# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

గురువారం 02-10-2025 పేజీలు : 5


# పేదలకు వరం "సీఎంఆర్ఎఫ్'

### గ్రామ శాఖ అధ్యక్షులు బండపల్లి కృష్ణ..

నెల్లికుదురు,అక్టోబర్ 1, ప్రజాజ్యోతి:



నిరుపేదలకు వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి.(సీఎంఆర్ ఎఫ్) నిలుస్తుందని గ్రామ శాఖ అధ్యక్షులు బండపల్లి కృష్ణ అన్నారు.మండలంలోని రావిరాల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెదల పాటి వరంగా మారిన సీఎం ఆర్ ఎఫ్ భాదితులు కడారి మహేష్ కు చెక్కుకు 31 వేల రూపాయలచెక్కును అందజేశారు. ఇసందర్బంగ బండపల్లి కృష్ణ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు అండగా ఉంటుందని, ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. ప్రభుత్వానికి అండగా ప్రతిఒక్కరు నిలువవాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తాచాటాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మొలంగురి ఉప్పలయ్య,కత్తుల వెంకన్న ,అశోక్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిజిగాడు @ ఓ ఇంజినీర్..!

### గూడు కట్టుకోవడంలో

### తనకు తానే సాటి..

### భారీ వర్షాలు, ఈదురు

### గాలులు తట్టుకొనే నిర్మాణం



నెల్లికుదురు, అక్టోబర్ 1,ప్రజా జ్యోతి:

ప్రతి ప్రాణికి జీవించటానికి అతిముఖ్యమైన అవసరాలలో కూడు, గూడు, మూడవ అవసరం అన్ని జీవులకు వర్తించక పోయిన ఈ రెండు అవసరాల కోసం శ్రమ,తన నైపుణ్యతను ప్రదర్శించాక తప్పదు, "గిజిగాడు" పక్షి గూడు నిర్మాణ తన నైపుణ్యత పై ప్రజా జ్యోతి పాఠకులకు అందిస్తున్న కథనం,గిజిగాడు గూళ్ళు వాగులు చెరువుల వద్ద ఉన్న తుమ్మ చెట్లు,వాగుల వద్ద వంగిన వంగిన ఈత చెట్ల కొమ్మలకు వెళ్ళాడుతు కనపడతాయి,

మిగతా 5లో...

# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు

- ములుగు జిల్లాలో రెండు విడతలగా ఎన్నికలు
- కోర్టు ఆదేశాల మేరకు మంగపేట మండలంలో ఎన్నికలు నిలిపివేత
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర
- స్థానిక సంస్థల ఎన్నికలపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్




ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):

ములుగుజిల్లాలోజడ్పీటీసీ, ఎంపిటిసి,గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు. ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలను రెండు విడతలలో,గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని అదే ప్రకారం ములుగు జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుకావడం జరుగుతుందని అన్నారు. ములుగు జిల్లాలో మొత్తం 9 మండలాల్లో 146 గ్రామ పంచాయతీలు,1290 వార్డులు,87 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామపంచాయతీ లు,59నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామపంచాయతీ లు,జిల్లా వ్యాప్తంగా 1306 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు,217 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటుచేసినట్లు తెలిపారు.ఎంసిసి కోడ్ అమలులో భాగంగా 11 ఎఫ్ఎస్ టి,06 ఎస్ఎస్ టి టీంలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలో 10 జడ్పిటిసి స్థానాలకు 03 ఎస్టీ,04 ఎస్సీ,01 బిసి, 01 అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని,69 ఎంపిటిసి స్థానాల్లో 22 ఎస్టీ, 06 ఎస్సీ,22 బిసి,19 అన్ రిజర్వ్ క్యాటగిరికి కేటాయించామని,9ఎంపీపీ స్థానాల్లో 04 ఎస్టీ ,01ఎస్సీ, 03 బిసి,01 అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని అన్నారు.

మిగతా 4లో...



# స్థానిక ఎన్నికలలో గులాబీ జెండా ఎగరడం కాయం

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్

పాలకుర్తి అక్టోబర్ 01/ ప్రజా జ్యోతి /

స్థానిక ఎన్నికలలో బ్యారేజ్ జెండా ఎగడం ఖాయమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ తెలిపారు. మండలంలోని దర్గపల్లి ఎంపిటిసి క్లస్టర్ సమావేశం బుధవారం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ పాల్గొని మాట్లాడుతూ నియోజక వర్గంలో మాజీమంత్రి ఎర్రబెల్ల దయాకర్ రావు చేసిన అభివృద్ధికి ప్రజలు కట్టుబడి ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని ప్రజలు కాంగ్రెస్ ...

మిగతా 5లో...

## ఘనంగా లియాఫీ-1964 ఆవిర్భావ దినోత్సవం



**వరంగల్ సిటీ, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య(లియాఫీ 1964) ఆవిర్భావ వేడుకలను నగరంలోని ములుగు రోడ్డులో గల ఎల్ఐసి వరంగల్ 2 బ్రాంచ్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. లియాఫీ యూనియన్ డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ రెసిడెంట్ సెక్రటేరి రాజా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ మనుగడ కోసం అందరం సంఘటితంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇంచార్జీ బ్రాంచి అధ్యక్షుడు ఆకుల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి తండ అశోక్, తిరుపతి రెడ్డి, బిక్షపతి, సురేందర్, రమేష్, సంపత్, రాజేందర్, శ్రీను , సోమయ్య, సత్యనారాయణ, ఇంద్ర రెడ్డి, రఘునారెడ్డి, తిరుపతి, కోటేశ్వర భారత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిక వాడలో మహా అన్నప్రసాద వితరణ

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న రిటైర్డ్ ఎక్సైజ్ సిఐ, ప్రముఖులు దిడ్డి నరేందర్**

**వరంగల్ సిటీ, అక్టోబర్1(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని అండర్ బ్రిడ్జి పెరకవాడలో శ్రీ శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గత తొమ్మిది రోజులుగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, విశేష పూజలు నిర్వహిస్తూ భక్తులకు దర్శనమిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక ప్రముఖులు, రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ దిడ్డి నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 1000 మంది పైగా భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీ శివసేన యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు మరియు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మండల నరసింహారాములుకు ఘన సన్మానం

**వరంగల్ సిటీ, అక్టోబర్ 1(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని రంగశాయిపేట కు చేందిన కాకతీయ సేవా సమితి వ్యవస్థాపకుడు మండల నరసింహ రాములును స్థానిక ఆదర్శ మహిళ పరపతి సంఘం ఆదర్శనగర్ మహిళలు బుధవారం ఘనంగా సన్మానించారు. అనంతరం సభ్యులు శంకేసి పెద్ద రమాదేవి వంచనగిరి కారుణ్యశ్రీ మాట్లాడుతు గత 29 సంత్సరాలుగా కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా బతుకమ్మ పర్వదినం సందర్భంగా బతుకమ్మ అలంకరణ పోటీలను మరియు గ్రూప్ బతుకమ్మ పాటల పోటీలు నిర్వహించి పోటీ విజేతలకు బహుమతులను అందిస్తారని తెలిపారు. అనంతరం నరసింహారాములు మాట్లాడుతూ ఆడపడుచులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవకు అందుబాటులో ఉంటూ నా వంతు సేవ చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో చీకటి సరోజన శంకేసి పెద్ద రమాదేవి మిట్టపల్లి రమాదేవి వంజనగిరి కరుణశ్రీ శంకేసి ధనలక్ష్మి మాటేటి శారద నాగపురి రాధిక కౌటం సరస్వతి సకినాల సునీత తిరునగరి పద్మ చిదురాల విజయ బండారి సుమలత చిట్ల ఉష గడ్డం స్వప్న తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పేరుకవేడు దుర్గ నవరాత్రి ఉత్సవ మండలికి డిజె సెట్ పంపిణి



**రాయపర్తి అక్టోబర్ 1 ప్రజా జ్యోతిః** మండలంలోని పేరుకవేడు గ్రామానికి చెందిన దుర్గా నవరాత్రి ఉత్సవ మండలి వినతి మేరకు బుధవారం డీజే సేట్టును అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారందుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా డీజే బాక్స్ సెట్ ను పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డివరంగల్ జిల్లా రాయపర్తి మండలం 'పెరికేడు గ్రామంలో...దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలలోలి ఇటీవల పాల్గొన్న ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి కమిటీ సభ్యులు అడుగగా, తక్షణమే స్పందించి బుధవారం కమిటీ సభ్యులకుఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన ఆధ్వర్యంల డీజే బాక్స్ సెట్ మరియు మహా అన్నదానం కార్యక్రమనికి'10,000 రూపాయలు'సహాయం చేసినఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డికార్యక్రమం లో పాల్గొని డీజే బాక్స్ సెట్ ను పంపిణి చేసిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఐత రామ్ చందర్ ఫౌండేషన్ ప్రతినిధిలు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్ పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఐత జంపి, ఎండీ యకూబ్ స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెర వీరాస్వామి,మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు మాజీ ఎంపీటీసీ బండి రాజబాబు, పి ఎస్ ఎస్ డైరెక్టర్ కుల్ల వెంకన్న, పార్టీ ముఖ్య నాయకులు ఆకుల సమ్మయ్య, ఎండీ అంజాద్, బండి నర్సయ్య, నిమ్మల మధు, సుతరి పాపయ్య, మెరుగు రాజు, మెరుగు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబనికి అండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్

**-5000 రూపాయలు ఆర్థిక సహాయం-ఎస్ ఆర్ ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.**

**రాయపర్తి అక్టోబర్ 01, ప్రజా జ్యోతిః** బాధీత కుటుంబాలకుఎల్లప్పుడూ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకువరంగల్ జిల్లా రాయపర్తి మండలం 'మైలారం గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పట్టపురం బిక్షపతికి ఇటీవల కాలుకు గాయమై హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేసిన ఎస్ ఆర్ ఆర్ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లానాయకులుబిపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధిలు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, లేతకుల మహేందర్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు బైరు యాకన్న, బాధ సారయ్య, కోలా సంపత్, బొమ్మినేని సురేందర్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## నెల్లికుదురు జడ్పీటీసీ బరిలో నేనుంటా

**తెలంగాణ ప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కో- ఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్..**



**నెల్లికుదురు,అక్టోబర్ 1, ప్రజా జ్యోతి:** నెల్లికుదురు మండల కాంగ్రెస్ పార్టీ నుండి జెడ్పిటిసి అభ్యర్థిగా తెలంగాణ ప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్,మాజీ ఎంపిటిసి గుట్టయ్య గౌడ్ బరిలో నిలుస్తానని స్పష్టం చేశారు. ఆయన మండల కేంద్రంలో బుధవారం మాట్లాడుతూ,నెల్లికుదురు మండలను బి సి,సామాజిక వర్గానికి ఎన్నికల రిజర్వేషన్ ఎన్నికల అధికారులు కేటాయించి నందున రాబోయే ఎన్నికల్లో మండల జడ్పీటీసీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరుపున ముఖ్య మంత్రి సలహా దారుడు వేం నరేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పార్లమెంట్ సభ్యులుపోరిక బలరాం నాయక్ ఆశీస్సులు, నెల్లికుదురు మండల ప్రజలుకాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, యువకులు,విద్యార్థులు,మేధావులు,కార్మికులు,కర్షకులసహకారం తో ఎన్నికల బరిలో నిలిచేందుకు అవకాశం కల్పించా లన్నారు. గతంలోనైనాల పార్వతమ్మ గూడెం యంపి టి సి గా ఉండి ప్రజా సమస్యల మీద మండల సభ లో కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం చేయడం జరిగిందన్నారు.ఆనాడు ఉన్న ప్రభుత్వం అనేక సందర్భంలో ఆర్ధికంగా సామాజికంగా ఇబ్బందు లకు,అక్రమ కేసుల్లో గురి చేయడం జరిగిందన్నారు.తన పై మోపిన కేసులు ఎదుర్కొని పార్టీ ఇచ్చిన బాధ్యతలను నిర్వర్తించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కిసాన్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కో ఆర్డినేటర్ గా ఉంటూ సూర్యాపేట, జనగాం ,జిల్లాల ఎన్నికల ఇంచార్జీ లుగా ఉండి ఆ జిల్లాల లోని కిసాన్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పని చేయడం జరిగింద న్నారు.అంతే కాకుండా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ప్రజా సమస్యల మీద నిర్వహించినటువంటి ధర్నాలను, ఆందోళనలను ముందుండి పాల్గొనడం జరిగిందన్నారు.మొదటి నుండి ప్రజల తరుపున పోరాటం చేస్తున్నటువంటి నాకు... కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ రాబోయే ఎన్నికల్లో జడ్పీటీసీ అభ్యర్థిగా అవకాశం కల్పించి ఎన్నో ఏళ్లుగా... ప్రజా సమస్యల పై పోరాటం చేస్తునటువంటి నాకు. ప్రజలకు సేవ చేసే అదృష్టం కల్పించాలని,పార్టీ కోస అహర్నిశలు కష్టపడిన వారికి గుర్తింపు ఇస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, నియోజకవర్గ పెద్దల ఆశీస్సులు ఎల్లవేళలా తనపై ఉండి తన గెలుపు కొరకు సహాయ సహకారాలు అందిస్తూ నా అభ్యర్థిత్వాన్ని మన్నించి బిసి రిజర్వేషన్ అయిన జడ్పీటీసీ టికెట్ తనకే కేటాయిస్తారని ఈ సందర్భంగా వెల్లడించారు.

# అక్టోబర్ 7న కొమరం భీమ్ వర్ధంతి ని జయప్రదం చేయండి

## తుడుం దెబ్బ ఆదివాసుల పోరాట సమితి పిలుపు



**కొత్తగూడ సెప్టెంబర్ 1(ప్రజాజ్యోతి :** ఆదివాసీల ఆశా జ్యోతి అడవి బిడ్డల విముక్తి ప్రదాత జల్, జంగల్,జమీన్ అనే నినాదం తో పోరు బావుట ఎగిరేసి ఆదివాసీ జాతి తెగలకు నాయకత్వం వహించి రాజ్యాంగం లో అటవీ తెగలకంటూ ప్రత్యేక ప్రాంతం, హక్కులు, చట్టాలను,భూభాగం సాధించి పెట్టి వీర మరణం పొందిన కీ,శే "లు కొమురం భీమ్ 85 వ వర్ధంతి ని కొత్తగూడ మండల కేంద్రం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ వర్ధంతి కార్యక్రమం ను మండలం లోని ప్రతి గూడెంలో ఘనంగా జరుపుకొని కొత్తగూడ మండలం లో జరిగే కొమురంభీమ్ వర్ధంతి సభకు అధికసంఖ్యలో ఆదివాసీ ప్రజలు ఈ కార్యక్రమంకు తరలి వచ్చి విజవంతం చేయాలనీ బుధవారం రోజున కొత్తగూడ మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ ఆవరన లో ఏర్పాటు చేసిన సమావేశం లో మండల అధ్యక్షులు ఈక విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో సిడం రమేష్,వజ్జ జయందర్,కుంజ రాంబాబు,గొంది వెంకన్న,కుంజ కృష్ణలు పాల్గొన్నారు.

# నిజాంపల్లిలో బొమ్మకంటి రవి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి సెప్టెంబర్1:** ఈరోజు బుధవారం సాయంత్రం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లి గోరి మండలం నిజాంపల్లి గ్రామంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మకంటి రవి గారి కుటుంబ సభ్యులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు ఓదార్చారు. ఇటీవల వారి తల్లి బొమ్మకంటి ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, ఈరోజు నిజాంపల్లి లోని వారి ఇంట్లో జరిగిన దినకర్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎస్సార్ స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి హాజరయ్యారు. ఎల్లమ్మ చిత్రపటం వద్ద ఎమ్మెల్యే పూలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. ఎల్లవేళలా రవి కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన కొత్తపల్లి గోరి ఎస్సై సాకపురం దివ్య




**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి సెప్టెంబర్1:** సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని మండల ఎస్సై సాకాపురం దివ్య ప్రజలకు సూచించారు. బుధవారం సైబర్ నేరాలపై మండల కేంద్రంలో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ... సైబర్ నేరాలు జరిగే విధానాన్ని గ్రామస్తులకు వివరించారు.వాట్సాప్ లో బ్యాంక్, తదితర హైపర్ లింక్ లను ఓపెన్ చేయవద్దని,వ్యాపారం, పెట్టుబడి, పార్ట్ టైమ్ ఉద్యోగాలు, గుర్తింపు, అనధికార క్రెడిట్ కార్డ్ వినియోగం, రుణ మోసాలు, నకిలీ రుణ యాప్‌లు, ఆర్థిక ఉచ్చుల ప్రకటన, ఆన్‌లైన్‌లో డెలివరీ చేయని వస్తువులు,సేవలు, ఆన్‌లైన్ భద్రతా చిట్కాలు, డిజిటల్ ప్రపంచంలో స్వీయ రక్షణ వంటి విషయాలను గురించి ఎస్సై అవగాహన కల్పించారు.ఇంటర్నెట్‌లో మోసగాళ్లు రుణ గ్రహీతలను లక్ష్యంగా చేసుకుని, తాము బ్యాంకులు, చట్టబద్ధమైన డిజిటల్ లెండింగ్ సంస్థల ప్రతినిధులమని చెప్పి వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం, వేతన గిరాకీ పత్రాలు పొందేందుకు ప్రయత్నిస్తారని అటువంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.

# మహిషాసుర మర్దిని రూపంలో దుర్గామాత దర్శనం

**-దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన రెండవ ఎస్ఐ అమూల్య**

**-శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్న ప్రసాద వితరణ**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 01:** గణపురం మండల కేంద్రంలో పదవ రోజు బుధవారం అమ్మవారికిఘనంగా పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగాదుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వినయ్ ఆధ్వర్యంలో అమ్మవారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా గణపురం రెండవ ఎస్ఐ అమూల్య దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల ప్రసాదాలను సమర్పించారు అనంతరం దుర్గామాత, మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు గణపురం మండల కేంద్రానికి చెందిన రెబ్బ నాగమణి, ప్రసాద్‌దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు కావడంతో అమ్మవారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**తరిగొప్పుల అక్టోబర్ 1 ప్రజాజ్యోతి :** డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో, సోలిపురం గ్రామ శాఖ అధ్యక్షులు దండ్యం ప్రకాశం అధ్యక్షతన సోలిపురం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో పలువురు యువకులు చేరడం జరిగినది.వారిలో పలువురు మాట్లాడుతూ "కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నాయి. ప్రజల పక్షాన ఎప్పుడూ నిలిచే కాంగ్రెస్ పార్టీతో మేము కలిసినందుకు గర్వంగా భావిస్తున్నాం. మా గ్రామ అభివృద్ధి కోసం పార్టీ పిలుపు మేరకు కృషి చేస్తాం అని పేర్కొన్నారు.చేరిన వారిలో కురుమ అనిల్ యాదవ్, చెవిటి బాబు రాజు, వల్లెపు ఆకాష్, కరుణాకర్, గాదపాక నరసయ్య తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎడ్ల నవీన్, జనగాం జిల్లా జనరల్ సెక్రటరీ బ్యంగి శివకుమార్, తరిగొప్పుల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎరవెల్లి పోచయ్య, సీనియర్ నాయకులు దామెర లూకా, సోలిపురం గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సిహెచ్ రాజు, సీనియర్ నాయకులు నారోజు నరసింహచారి, నారోజు సతీష్, గాదేపాక శ్రీనివాస్, గాదేపాక క్రాంతి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ఇళ్ళు ధ్వంసం



**దోర్నకల్ అక్టోబర్ 01 ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ పట్టణంలో ఉన్న కత్తెరసాల వెంకటేశ్వర్లు, ఇంటిలోకి చొరబడి ఇంట్లో ఉన్న టీవీ, ఫ్రిడ్జ్,తో పాటు విలువైన వస్తువులను ధ్వంసం చేశారు.. అంతటితో ఆగకుండా రాళ్లతో చంపాలని ప్రయత్నం చేశారని వెంకటేశ్వర్లు ఆవేదన తెలిపారు.ఇంటిని ధ్వంసం చేసిన వారిపై స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశానని పోలిసులు సమగ్ర విచారణ జరిపి న్యాయం నా ఇంటిని ధ్వంసం చేసి నన్ను చంపాలని చూసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వర్లు కోరారు.

# కోట గుళ్ళ లో ప్రొఫెసర్ దంపతుల పూజలు

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 01:** కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో బుధవారం జగిత్యాల వైద్య కళాశాల ప్రొఫెసర్ కోదూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు

- ములుగు జిల్లాలో రెండు విడతలుగా ఎన్నికలు
- కోర్టు ఆదేశాల మేరకు మంగపేట మండలంలో ఎన్నికలు నిలిపివేత
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర
- స్థానిక సంస్థల ఎన్నికలపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాలో జడ్పీటీసీ, ఎంపిటిసి,గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు. ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలను రెండు విడతలలో,గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని అదే ప్రకారం ములుగు జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుకావడం జరుగుతుందని అన్నారు. ములుగు జిల్లాలో మొత్తం 9 మండలాల్లో 146 గ్రామ పంచాయతీలు,1290 వార్డులు,87 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామపంచాయతీ లు,59నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామపంచాయతీ లు,జిల్లా వ్యాప్తంగా 1306 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు,217 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటుచేసినట్లు తెలిపారు.ఎంసిసి కోడ్ అమలులో భాగంగా 11 ఎఫ్ఎస్ టి,06 ఎస్ఎస్ టి టీంలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలో 10 జడ్పిటిసి స్థానాలకు 03 ఎస్టీ,04 ఎస్సీ,01 బిసి, 01 అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని,69 ఎంపిటిసి స్థానాల్లో 22 ఎస్టీ, 06 ఎస్సీ,22 బిసి,19 అన్ రిజర్వ్ క్యాటగిరికి కేటాయించామని,9ఎంపీపీ స్థానాల్లో 04 ఎస్టీ ,01ఎస్సీ, 03 బిసి,01 అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని అన్నారు.జులై 10 వరకు నమోదు అయిన ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 110838 మహిళలు 118299 ఇతరులు 22 మంది కలిపి మొత్తం 229159 మంది ఓటు వేసే అవకాశం ఉందని,ప్రతి విడతలో గ్రామపంచాయతీ, ఎంపిటిసి,జడ్పిటిసి ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన,పోలింగ్ తేదీలు నిర్ణయించామని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని,పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయిస్తామని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. స్క్రూటినీ చేసిన తర్వాత అప్పీల్ కు అవకాశం కల్పించి డిస్పోజల్ కొరకు ఒక రోజు కేటాయించడం జరిగిందని,సోమవారం నుండి ఎంసిసి అమలులోకి రావడం జరిగిందని,ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని,పోలీస్ బందోబస్తు తగినంతగా ఉన్నదని,ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలు పురస్కరించుకొని కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలు పని చేసే విధంగా కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని,ఎన్నికల నిర్వహణపై ఎవరైనా ఫిర్యాదు చేయాలనే పక్షంలో టోల్ ఫ్రీ నెంబర్ కు 180042 57109 ఫోన్ చేయాలని సూచించారు.ఓటర్లను భయాందోళనలకు గురిచేస్తే చర్యలు తప్పవని,పక్ష పాతం లేకుండా నిష్పక్ష పాతంగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్,జిల్లా పంచాయతీ అధికారి దేవ రాజు,జిల్లా పౌరసంబంధాల అధికారి ఎండి రఫిక్, మీడియా జిల్లా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో గులాబీ జెండా ఎగరడం కాయం

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్**



**పాలకుర్తి అక్టోబర్ 01/ ప్రజా జ్యోతి /** స్థానిక ఎన్నికలలో బ్యారేజ్ జెండా ఎగడం ఖాయమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ తెలిపారు. మండలంలోని దర్గపల్లి ఎంపిటిసి క్లస్టర్ సమావేశం బుధవారం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ పాల్గొని మాట్లాడుతూ నియోజక వర్గంలో మాజీమంత్రి ఎర్రబెల్ల దయాకర్ రావు చేసిన అభివృద్ధికి ప్రజలు కట్టుబడి ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విరెక్తి చెంది స్థానిక ఎన్నికలలో ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో ఆధ్వర్యంలో స్థానిక సంస్థ ఎన్నికలలో అధికం మెజార్టీ తో గెలుస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పై నమ్మకం కోల్పోయారని, బిఆర్ఎస్ పార్టీఅభ్యర్థులను గెలిపించుకోవడానికి ప్రజలు ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు.కార్యక్రమంలో టీఎస్ కే తండా ఇన్చార్జి తాడెం .రవి, మాజీ సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్, ఎంపీటీసీ ఇన్చార్జి కత్తి సైదులు, మాజీ సర్పంచ్బాలునాయక్, వాసునాయక్,దేవ,రవి, లకపతి,శ్రీను,హాలునాయక్,గొర్య,వీరన్న, బాలు, తదితరులు ఉన్నారు.

# రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలకు సహకరించాలి

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమవంతు సహకారం అందించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర కోరారు.బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర తన ఛాంబర్ లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చా తప్పక పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఎంపీటీసి,జడ్పీటిసి స్థానాలతో పాటు,గ్రామ పంచాయతీ ఎన్నికలను రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్,ఫ్లెక్సీలు, హోర్డింగులు,ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో,బస్టాండ్, రైల్వే స్టేషన్,పెట్రోల్ బంక్ తదితర ప్రదేశాలలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగించాలన్నారు.అక్టోబర్ 9న నోటిఫికేషన్ వస్తుందని, ఎంపీటీసి,జడ్పీటిసి ఫేజ్ %- ×% ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 9వ తేదీ నుండి 11 వ తేదీ వరకు ఉదయం 10. 30 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని,అక్టోబర్ 23న మొదటి విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు.ఎంపీటిసి,జడ్పీ టీసీ ఫేజ్ %- ××% ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని,అక్టోబర్ 27 న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. నవంబర్ 11న ఓట్ల లెక్కింపు నిర్వహించబడుతుందని అన్నారు.ములుగు జిల్లాలో గ్రామ పంచాయతీ ఫేజ్%-%2 ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని,నవంబర్ 4 న మొదటి పోలింగ్ జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ ఫేజ్%-%3 ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 8న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు.మొదటి,రెండవ విడతలలోనూ ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు పోలింగ్ జరుగుతుందని,అనంతరం పోలింగ్ రోజునే మధ్యాహ్నం 2.00 గంటల నుండి కౌంటింగ్ జరిపి ఫలితాలు వెల్లడించడం జరుగుతుందని వివరించారు.ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,డిఎస్పీ రవీందర్,డిపిఓ దేవరాజ్, రాజకీయపార్టీల ప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించిన అంబేద్కర్ సంఘం నాయకులు

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 01:** గణపురం మండలంలోని ధర్మరావు పేట గ్రామానికి చెందిన బొల్లం బిక్షపతి ఇటీవల పురుగులమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడగా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశాలతో బుధవారం బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించారు.భార్య బొల్లం రమ పిల్లలు కీర్తన అకిరా లను ఓదార్చారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బూజుగుండ్ల స్వామి మోర హనుమంతు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు కోడెపాక ప్రవీణ్ బండారు శంకర్ కదారి బాబు బొల్లం రాజేందర్ పాల్గొన్నారు.



# గిజిగాడు @ ఓ ఇంజినీర్..!

## గూడు కట్టుకోవడంలో తనకు తానే సాటి..

## భారీ వర్షాలు, ఈదురు గాలులు తట్టుకొనే నిర్మాణం





**నెల్లికుదురు, అక్టోబర్ 1,ప్రజా జ్యోతి:** ప్రతి ప్రాణికి జీవించటానికి అతిముఖ్యమైన అవసరాలలో కూడు, గూడు, మూడవ అవసరం అన్ని జీవులకు వర్తించక పోయిన ఈ రెండు అవసరాల కోసం శ్రమ,తన నైపుణ్యతను ప్రదర్శించాక తప్పదు, "గిజిగాడు" పక్షి గూడు నిర్మాణ తన నైపుణ్యత పై ప్రజా జ్యోతి పాఠకులకు అందిస్తున్న కథనం,గిజిగాడు గూళ్ళు వాగులు చెరువుల వద్ద ఉన్న తుమ్మ చెట్లు,వాగుల వద్ద వంగిన వంగిన ఈత చెట్ల కొమ్మలకు వెళ్ళాడుతు కనపడతాయి, ఈగూళ్ళను గిజిగాడి గూళ్ళు అంటారు.శత్రువుల బారినుండి గుడ్లను,పిల్లలను తన సంతానం కోసం, కాపాడుకోవడానికి ఈ గూళ్ళను కట్టుకుంటాయట.కొమ్మలకు వ్రేలాడుతూ ఉండే ఈ గూళ్ళ నిర్మాణంలో ఈ పక్షులు చూపించే సాంకేతిక నైపుణ్యం ఆశ్చర్యం కలిగిస్తుంది ఇవి గూళ్ళు అల్లడం పిల్లలకి ఆహారం నోటికి అందించడం శత్రువులను ఎదుర్కోవడం ఆటపాటలు చూడ చాలా చూడముచ్చటగాఉంటాయిముక్కు నలుపు రంగు, రెక్కల ఏమో గోధుమ నలుపు రంగు చారలతో మగ పక్షులు కనిపిస్తాయి, ఆడ పక్షికి పసుపు కిరీటము ముఖం మీద నలుపు ఉండి చూడటానికి అచ్చం ఊర పిచ్చుకలాగే ఉంటుంది. పిల్లల్ని పోషించే బాధ్యత ఆడపక్షులదైతే గూళ్ళు కట్టే పని పూర్తిగా మగ పక్షులదే, వరి ఇతర గడ్డి ముక్కల ఆకులను నుండి చిర్చుకొచ్చిన పోచలతో ఈ గూడును అల్లుతాయి. ఈ గూడు నిర్మాణం ఇంజనీర్లను సైతం ఆశ్చర్యానికి గురికావాల్సిందే, ఆ పక్షి గూడు కట్టిన విధానం అల్లిన అమరికలు చూస్తే మతి పోవాల్సిందే, మగ పక్షి అల్లిన సగం గూడుని మగ పక్షి ఆ ప్రదేశంలో రెక్కలాడిస్తూ, వచ్చి చూసుకోమన్నట్లు ఆడ పక్షులకు సంకేతాలు అందిస్తుంది. గుంపులో ఒక ఆడ పక్షి అయిన నచ్చకపోదుకదా!తన గూటిని ఎవరు మెచ్చకపోతే అది వదిలి మరో గూడు అల్లడం మొదలు పెడుతుందట ,మగ పక్షి. పక్షికి నచ్చిన తర్వాత గొట్టం లాంటి ప్రవేశం ద్వారా వంటి మిగతా పనులు పూర్తి చేయడంతో కాపురానికి అందమైన గూడు సిద్ధమవుతుంది! గూడు చుట్టు ఎగురుతూ పనితనాన్ని సరిచే సుకుంటాయి కొన్ని ఊగి చూసి గట్టితనాన్ని పరిక్షించుకుంటాయి,గుంపులో ఉన్న ఒక్క ఆడ పక్షి వచ్చి మగ పక్షి నిర్మించిన గూడును పరీక్షిస్తుంది.అడ పక్షికి నచ్చకపోతే దాన్ని అలాగే వదిలేసి మరో గూడు అల్లడం మొదలు పెడుతుందట, మగ పక్షి గూడు కట్టిన మగ పక్షితోనే ఆడ పక్షి జత కడుతుంది. గాలి వాన చలివేడికి చెక్కుచెదరకుండా పక్షి పిల్లలకు ఆ గూడు రక్షణ ఇవ్వాలి అలా మెప్పించేలే ని మగ పక్షులు ఏడాది పాటు ఒంటరిగా ఉండవలసిందేనట, మంచిగా గూడు కట్టేగా ఉన్న మగ పక్షులతోనే ఆడ పక్షుల ప్రేమను పొందుతాయట వినడానికి ఆశ్చర్యంగా ఉన్న ఎంతో ఆసక్తిగా అనిపిస్తుంది కదా! ఈ గూళ్లు మండలంలోని మునిలవీడు గ్రామ స్టేజి సమీపాన మొండి వాగు వద్ద ప్రజా జ్యోతి కెమెరాకు చిక్కిన దృశ్యం.! పాపం గిజిగాడు ప్రేమ కోసం గూడు నిర్మాణత పై ఎన్ని కష్టాలో,పడ్డాడో ఎంత నైపుణ్యతను చూపాడో "గిజిగాడి" ఒక మారు హ్యాట్సాఫ్ చెప్పవలసిందే.

## ఘనంగా మైత్రి గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు




**కరీంనగర్,అక్టోబర్ 01, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా సహా ఉమ్మడి కరీంనగర్‌లో మైత్రి గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వైభవంగా జరిగాయి. అభిమానులు, మిత్రమండలి సభ్యులు, ప్రజలు కలిసి వివిధ ప్రదేశాలలో కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి, సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

**మైత్రి టవర్స్‌లో ఘనంగా:**
కరీంనగర్ జ్యోతినగర్‌లోని మైత్రి టవర్స్‌లో మైత్రి చానల్ ఎండీ బొల్లినేని సుజన్‌రావు, దువ్వంతుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జయపాల్ రెడ్డి సామాజిక సేవకు కట్టుబడి ఉన్నారని, భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని కోరారు.

**మంగపేటలో సేవా కార్యక్రమాలు**
గంగాధర మండలం మంగపేటలో బైరి గంగారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. వికలాంగురాలు లింగాల లచ్చవ్వకు ?5 వేల రూపాయలు, అనారోగ్యంతో ఉన్న ఆడెపు మల్లేశంలకు ?5 వేల రూపాయలు అందజేశారు.

**అగ్రహారం హనుమాన్ దేవాలయంలో పూజలు:**
రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారంలో హనుమాన్ దేవాలయంలో నాగారపు సత్యనారాయణ, గోపాల్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జయపాల్ రెడ్డి దీర్ఘాయుష్షుతో ఉండాలని భక్తిపూర్వకంగా కోరుకున్నారు.

**మధురానగర్‌లో బాణాసంచా:**
గంగాధర మండలం మధురానగర్‌లో చౌరస్తా వద్ద అభిమానులు బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. రమేష్, నాగారపు సత్యనారాయణ, శ్రీహరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బతికెపల్లిలో కేక్ కటింగ్:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికెపల్లిలో మాజీ ఎంపీటీసీ క్యాస జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**లక్ష్మీదేవిపల్లిలో అన్నప్రసాదం:** గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లిలో గుర్రం లావణ్య–రాజిరెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. జయపాల్ రెడ్డి ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

**గోపాలరావుపేటలో అన్నప్రసాదం:** రామడుగు మండలం గోపాల్ రావుపేటలో కేక్ కట్ చేసి, జయపాల్ రెడ్డి పేరిట అన్నప్రసాదం నిర్వహించారు. ఎడవెల్లి మధుసూదన్ రెడ్డి, ముదిగంటి సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**గట్టుబుత్కూర్‌లో పండ్ల పంపిణీ:** గట్టుబుత్కూర్‌లో కాంపల్లి రామాంజనేయులు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. చౌరస్తాలో కేక్ కట్ చేసి, పండ్లు పంచి ఆనందం పంచుకున్నారు. మొత్తం జిల్లావ్యాప్తంగా జయపాల్ రెడ్డి అభిమానులు, మిత్రమండలి సభ్యులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి, ఆయన దీర్ఘాయుష్షు కోసం ఆకాంక్షించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా సత్తా చాటాలి

### కాంగ్రెస్, బి ఆర్ ఎస్ లను నమ్మే పరిస్థితి లేదు.

### ప్రజలంతా బి జె పి వైపు చూస్తున్నారు

### బి జె పి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని, ఆరు గ్యారెంటీలతో, 420 హామీలతో ప్రజలను మోసం చేసిన నేటి కాంగ్రెస్ ప్రభుత్వ తీరును, అధికారంలో ఉండి అడ్డగోలుగా రాష్ట్రాన్ని దోచుకున్న బి ఆర్ ఎస్ వ్యవహారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు అన్నారు. కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన బుధవారం రోజున పార్లమెంటు కార్యాలయంలో జరగబోయేస్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ ముఖ్య నేతలు, మండల అధ్యక్షులు, ప్రభారీలు, ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రామచందర్ రావు స్థానిక సంస్థల ఎన్నికల పై పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. దేశాన్ని 60 ఏళ్ల ఏలిన కాంగ్రెస్ పార్టీ గ్రామాల అభివృద్ధి కోసం చేసిందేమిలేదని విమర్శించారు. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి , ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. నేడు గ్రామపంచాయతీలో జరుగుతున్న ప్రతి ఒక్క అభివృద్ధి కార్యక్రమాలన్నీ మోది ప్రభుత్వమే చేస్తున్నవేనన్నారు. గ్రామ పాలన వ్యవస్థ కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్తంగా మారిందన్నారు. గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్న అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల సమయం కావస్తున్న పంచాయతీలకు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం భయపడుతుందన్నారు. ఎందుకంటే 6 గ్యారంటీలు, లెక్కలేని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలనే ఆలోచనలో ప్రజలందరూ ఉన్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ , నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరు ప్రజలకు అర్థమైందని , ఆ రెండు పార్టీల పై ప్రజానీకానికి విశ్వాసం లేదని, ఎవరు ఆ పార్టీలను నమ్మేస్థితిలో లేరని తెలిపారు. దేశప్రజలంతా బిజెపి నరేంద్ర మోది నాయకత్వంపై నమ్మకం , విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. తెలంగాణలో కూడా ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారన్నారు. లోగడ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే ఎందుకు నిదర్శనమన్నారు. ప్రజలు బిజెపిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి చెప్పడానికి పార్టీ శ్రేణులంతా తగిన కృషి చేయలన్నారు. జరగబోయే జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల సమరంలో కాషాయ జెండా రెపరెపలాడించడానికి తగిన కార్యచరణతో ముందు కొనసాగాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడారు. ఇట్టి సమావేశంలో రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, చీఫ్ స్పోక్స్ పర్సన్ ఎన్ వి సుభాష్, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బుడిగే శోభ, తాజా మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కరీంనగర్ , రాజన్న సిరిసిల్ల జిల్లా పదాధికారులు , ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## వివేకానంద యూత్అధ్యక్షుడిగా గంట్ల రమణారెడ్డి.



**రామడుగు,అక్టోబర్ 01(ప్రజా జ్యోతి).** రామడుగు మండలం దత్తోజిపల్లి గ్రామంలో బుధవారం వివేకానంద యూత్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి . యూత్ అధ్యక్షులుగా గంట్ల రమణారెడ్డి జనరల్ సెక్రటరీగా గంట్ల భాస్కర్ రెడ్డి ఉపాధ్యక్షులు గంటల నవీన్ రెడ్డి కోశాధికారిగా పొన్నం తిరుపతి ప్రచార కార్యదర్శిగా గంట్ల ప్రశాంత్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు రమణారెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం పాటుపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ సంఘం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.